APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 05-03-2025 | సంపుటి : 15 | సంచిక : 223 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగివార్త న్యూస్ నెట్‌వర్క్



ఎకరాకు రూ.5 కోట్లు ఇస్తేనే భూములిస్తాం!

2లో

# బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

- ఆదిలాబాద్‌లోని సీసీసీని అమ్మేందుకు సిద్ధపడటం దుర్మార్గం
- నమ్మి ఓటేసినందుకు ఇదేనా మీరిచ్చే బహుమతి
- కార్మికుల ఆవేదన, ఆర్తనాదాలు విపిపించడం లేదా : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** బీజేపీని నమ్ముకుంటే చివరకు నడీరోడ్డుపై అమ్మేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని

మిగతా 2వ పేజీలో...

# స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

- పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత కేసులో జారీ
- రాష్ట్ర ప్రభుత్వానికి, అసెంబ్లీ కార్యదర్శికి తాఖీదులు
- అఫిడవిట్ దాఖలుకు ఈ నెల 22వరకు గడువు
- కేసు విచారణ 25వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరంతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనించాల్సిన విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాహిస్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.

**సుప్రీంకోర్టు ప్రశ్నల పరంపర!**

పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసును బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని

మిగతా 2వ పేజీలో...





## పులి పిల్లలతో ప్రధాని

- సరదాగా గడిపిన పీఎం మోదీ
- పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన ప్రధానమంత్రి
- వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని

**జామ్‌నగర్- నీలగిరివార్త :** పులిపిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్

మిగతా 2వ పేజీలో...



## మేడమ్ మీతో పర్సనల్‌గా మాట్లాడాలి

- మీనాక్షికి జగ్గారెడ్డి స్పెషల్ రిక్వెస్ట్
- వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మైక్ తీసుకోవడానికి నిరాకరణ
- మీటింగ్‌కు సంబంధించిన విషయాలు మీడియాతో మాట్లాడొద్దు
- ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ వార్నింగ్

2లో

# ఆర్టీసీ బస్సులకు మహిళా ఓనర్లు!

- మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు
- జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక




**హైదరాబాద్- నీలగిరివార్త :** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఈ నెల 8న సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో...

# బియ్యం కోటా పెంచండి!

- వాటా నిధులు ఇవ్వండి
- కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- రెండోరోజు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది. ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే

మిగతా 2వ పేజీలో...



## డీ లిమిటేషన్‌తో ఎంపి సీట్లు తగ్గవు

- త్వరలో రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్

2లో



## కొనసాగుతున్న యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు

2లో

# వ్యవసాయంపై అవగాహన లేని సీఎం

- పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదు
- రైతు బీమా పథకానికి ఎగనామం
- గతంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :** వ్యవసాయంపై అసలు సీఎం రేవంత్‌రెడ్డికి కొంచెం కూడా అవగాహన లేదని, అందుకే పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతు బీమా.. రైతు చనిపోయిన ఏడు పని దినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేదన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతు బీమా, రైతుబంధు అని యూఎన్‌ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించిందని గుర్తుచేవారు. రైతు బీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత డిసెంబర్ 4, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతు బీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీకి ప్రీమియంగా చెల్లించిందని తెలిపారు. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పైచిలుకు కుటుంబాల పరిహారం పెండింగ్‌లో ఉన్నాయని నిరంజన్ రెడ్డి తెలిపారు. 15 నెలలలో 440కి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని

మిగతా 2వ పేజీలో...




# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు
- మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- సిసి కెమరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ
- నిముషం నిబంధన ఎత్తివేత.. 5 నిముషాల వరకు అనుమతి



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం

మిగతా 2వ పేజీలో...

## మేడమ్ మీతో పర్సనల్‌గా మాట్లాడాలి

- మీనాక్షికి జగ్గారెడ్డి స్పెషల్ రిక్వెస్ట్
- వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మైక్ తీసుకోవడానికి నిరాకరణ
- మీటింగ్‌కు సంబంధించిన విషయాలు మీడియాతో మాట్లాడొద్దు
- ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ వార్నింగ్

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా జరిగిన మెదక్ లోక్‌సభ స్థాయి సమీక్షా సమావేశం హాట్ హాట్‌గా జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలకు ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ వార్నింగ్ ఇవ్వడం పక్కన బెడితే ఈ సమావేశంలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సమావేశంలో మాట్లాడాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి మైక్ ఇవ్వగా, మాట్లాడేందుకు నిరాకరించారు. మీనాక్షి నటరాజన్‌తో తాను పర్సనల్‌గా మాట్లాడాలని ఆమెకు చాలా విషయాలు చెప్పాలని అన్నారు. తనకు కాస్త సమయం ఇవ్వాలని మీనాక్షి నటరాజన్‌ను జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం మళ్లీ మీనాక్షి మాట్లాడుతూ ఈ మీటింగ్‌కు సంబంధించిన విషయాలు బయట మీడియాతో మాట్లాడొద్దని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. అంతకుముందు మంత్రి దామోదర రాజనరసింహాతో ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లా పరిస్థితిపై తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వివాదాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అంతర్గత విషయాలు బయటకు మాట్లాడితే వేటు తప్పదంటూ హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని ఆమె తెలిపింది. నియోజకవర్గ ఇంఛార్జ్‌లు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఇంఛార్జ్ వల్లే సమస్యలు వస్తే పదవి నుంచి తొలగిస్తామంటూ హెచ్చరించారు.

## డీ లిమిటేషన్‌తో ఎంపి సీట్లు తగ్గవు

- త్వరలో రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



డీలిమిటేషన్ ద్వారా దక్షిణాదిలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని ప్రధాని మోదీ చెప్పారని భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు. జనగణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీ లక్ష్మణ్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 సీట్లు తెలంగాణలో పెంచాలని పెట్టారు. దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చలేదు. 11 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాం.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తాం. డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనుకకు వెళ్తుంది. భారాస చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా? బీసీల్లో 10శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కులగణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు. భాజపా బలం పెరుగుతుందని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుంది. ఆయనే మిగతా నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాం. సీఎం మార్పు అనేది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం. జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది.. ఇప్పటికే రెండు మూడు సమావేశాలు జరిగాయి. కుల గణన చేపట్టి రేవంత్ రెడ్డి ఏ ఒక్కరిని సంతృప్తి పరచలేదని లక్ష్మణ్ అన్నారు.



## కొనసాగుతున్న యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు

**యాద్రాద్రిభువనగిరి- నీలగిరివార్త :**

వటపత్రశాయిగా, రాత్రి హంస వాహన సేవలో లక్ష్మీ నరసింహ స్వామి మహాద్భుత దర్శనభాగ్యం భక్తులకు కలిగింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు నాలుగు రోజులుగా ఏకకుండాత్మక, నావాహ్నిక, పాంచరాత్రాగమ శాస్త్ర రీతిలో జరుగుతున్నాయి. ప్రధానాలయంలో మంగళవారం వేకువజామున ద్వారతోరణ పూజ, ధ్వజ కుంభారాధన, అగ్ని ఆరాధన, మూల మంత్ర, పంచసూక్త హవనం తదితర పూజలను ఆలయ ప్రధానార్చకులు, యాజ్ఞికులు, రుత్వికులు, పారాయణందారులు నిర్వహించారు. అనంతరం ఉదయం 8.00 గంటలకు స్వామివారిని వటపత్ర శాయి అలంకారంలో ప్రత్యేక పల్లకిపై అధిష్టించారు. రుత్వికులు, వేదపండితులు స్వామివారి అలంకార సేవ ముందు దివ్య ప్రబంధ వేద పారాయణాలు, మూల మంత్ర జప పఠనాలు గావించారు. అనంతరం డోలు సన్నాయి, మేళాలతో స్వామివారిని ప్రధానాల మాఢ వీధుల్లో ఊరేగించారు. స్వామి వారిని తూర్పు మాఢవీధుల్లో ప్రత్యేక వేంచేపు మండ పంలో ఆస్థానం చేసి ప్రధానార్చకులు వటపత్రశాయి విశిష్టతను భక్తుల వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఈఓ భాస్కరరావు, డీఈఓ దొర్బల భాస్కర్ శర్మ, ప్రధానర్చకులు నల్లన్ తీఘల్ లక్ష్మీనరసింహ చార్యులు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**



ఇంటర్మీడియట్ పరీక్షలు నేటినుంచి(బుధవారం) ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు మాజీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఆత్మసైర్థ్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఎటువంటి టెన్షన్‌కు లోనుకాకుండా అధికారులు నిర్దేశించిన సమయానికి అర్ధగంట ముందుగానే పరీక్షా హాల్‌కు చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# ఎకరాకు రూ.5 కోట్లు ఇస్తేనే భూములిస్తాం!

- రహదారిపై రాస్తారోకో చేసిన మామునూరు గ్రామస్థులు
- ఎయిర్‌పోర్టు కోసం భూములు కోల్పోతున్న చెప్పిన భూబాధితులు
- భూ సర్వేకు వచ్చిన అధికారులను నిలదీసిన రైతులు,మహిళలు
- వరంగల్ -నెక్కొండ రహదారి పై గుంటూరుపల్లిలో ఆందోళన

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



వరంగల్ జిల్లాలో మామునూరు ఎయిర్‌పోర్టు కోసం ఎకరానికి రూ.5 కోట్లు ఇస్తేనే భూములు ఇస్తామని భూ బాధితులు సర్వే కోసం మంగళవారం వచ్చిన అధికారులకు తెగేసి చెప్పారు. ఈ సందర్భంగా భూ సర్వేకు వచ్చిన అధికారులను రైతులు నిలదీశారు. అధికారులు గో బ్యాక్! గో బ్యాక్! అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వరంగల్ –నెక్కొండ రహదారిపై గుంటూరుపల్లిలో ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులను అడ్డుకున్నారు. వరంగల్– నెక్కొండ ప్రధాన రహదారిపై గుంటూరుపల్లిలో మామునూరు ఎయిర్‌పోర్టు కోసం భూములు కోల్పోతున్న రైతులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆందోళన చేపట్టారు. గో బ్యాక్.. గో బ్యాక్.. గో బ్యాక్ అంటూ సర్వేకు వచ్చిన అధికారులను ఉద్దేశించి రైతులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.5 కోట్లు ఇస్తేనే భూములు ఇస్తామని రైతులు అధికారులకు తెగేసి చెప్పారు. అధికారులు ఎంతగా సర్దిచెప్పినా రైతులు ససేమిరా అనడంతో 253 ఎకరాలకు భూ సర్వేకు వచ్చిన ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి, ఖిలా వరంగల్ తహశీల్దార్ నాగేశ్వర్‌రావు తోపాటు మరికొంతమంది అధికారులు సర్వే చేయకుండా వెళ్లిపోయారు. గతంలో మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎంఎల్‌ఎ రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్యశారద, ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి రైతులతో మాట్లాడినప్పుడు భూమికి బదులు భూమి ఇప్పిస్తామని, భూములు కోల్పోతున్న రైతులకు నష్టం కలుగకుండా పరిహారం అందిస్తామని భరోసి ఇచ్చారు. గుంటూరుపల్లి నుంచి మామునూరు సమీపంలో బైపాస్ రోడ్డు వేయిస్తామని రైతులకు మాట ఇచ్చారు. వారిచ్చిన మాటలు నమ్మిన రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకరించారు. ఇప్పుడు అదే ప్రజాప్రతినిధులు, అధికారులు పరిహారం ఎకరానికి ఇంత ఇస్తామని హామీ ఇవ్వకుండా గుంటూరుపల్లి నుంచి మామునూరుకు బైపాస్ రోడ్డు వేసేది లేదని చెప్పడంతో రైతులు ఆగ్రహంతో ఎయిర్‌పోర్టుకు భూములు ఇచ్చేది లేదని తెగేసి చెపుతున్నారు. ఎంఎల్‌ఎ రేవూరి ప్రకాశ్‌రెడ్డిసోమవారంహన్మకొండలోని తన నివాసంలో గుంటూరుపల్లి రైతులతో మాట్లాడుతూ అధికారులు భూ సర్వేకు వస్తారని, వారికి సహకరించాలని కోరారు. ఎకరానికి పరిహారం ఎంత ఇస్తారని రైతులు అడుగగా ఇప్పుడు ఆ మాటలు వద్దని చెప్పారని, గుంటూరుపల్లి నుంచి మామునూరుకు బైపాస్ రోడ్డు వేయాలని రైతులు అడుగగా రోడ్డు వేసేది లేదని చెప్పడంతో ఆగ్రహంతో రగిలిపోయి ఓట్లు వేసి గెలిపిస్తే ఎంఎల్‌ఎ అలా మాట్లాడటం బాధాకరమని మండిపడ్డారు. ఒకపక్క తాము భూములు కోల్పోతున్నామని, మరోపక్క ప్రజాప్రతినిధి ఈ రకంగా అవమానిస్తున్నారని రైతులు బాధతో తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్‌పోర్టుకు భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నామని, మంత్రి, ఎంఎల్‌ఎ అధికారులు తలో మాట మాట్లాడటంతోనే అంతా కలిసి తమను గందరగోళంలోకి నెట్టేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎయిర్‌పోర్టు కోసం భూములు ఇచ్చే దానికి తాము సిద్ధంగా ఉన్నా తమ డిమాండ్లు పరిష్కరిస్తే భూములు ఇచ్చేదానికి సిద్ధంగా ఉన్నామని మరోసారి స్పష్టం చేశారు. చదువుకున్న వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రైతులు అధికారులను వేడుకున్నారు. గాడపల్లిలో సుమారు 15 మంది ఇళ్లు కోల్పోతున్నారని, వారికి భూమికి బదులు భూమితో పాటు ఇళ్లు నిర్మించి ఇస్తామని అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా మీరు సర్వేకు సహకరించండి. అన్ని విషయాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం!అని ఆర్‌డీఓ చెప్పగా పలువురు రైతులు మాట్లాడుతూ తమ డిమాండ్లు నెరవేరిస్తే తామే దగ్గరుండి భూ సర్వే చేయిస్తామని చేతులెత్తి దండు పెడుతున్నామని వేడుకున్నారు. అధికార పార్టీలోనే ఆధిపత్యంతోనే ఒకరిపై ఒకరు పైచేయి సాధించడం కోసంరైతులను ఉసిగొల్పుతున్నారని రైతులేబహిరంగంగా విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది.అధికారులు, నేతల విరుద్ధ ప్రకటనలతో తాము భూములు కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, మంత్రి కొండా సురేఖ,ఎంఎల్‌ఎ రేవూరి ప్రకాశ్‌రెడ్డి రైతులతో విడివిడిగా మాట్లాడి తమ డిమాండ్లను ప్రభుత్వందృష్టికితీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తే భూములు ఇచ్చే దానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ ధర్నాకు భారీగా భూనిర్వాసితులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీసులు తరలివచ్చి శాంతియుతంగా రైతులతో మాట్లాడి మీ సమస్యను అధికారులు పరిష్కరిస్తారని చెప్పడంతో శాంతించి రైతులు వెళ్లిపోయారు.

## బీజేపీని నమ్మితే అమ్మడు ఖాయం

**మొదటిపేజీ తరువాయి..**

బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సిమెంటుకు డిమాండ్ భారీగా ఉంది. ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమను ప్రారంభించడానికి అన్ని వనరులు ఉన్నాయి. సీసీఐని ప్రారంభిస్తే 2,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సీసీఐని ప్రారంభించాలని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. పరిశ్రమ పునఃప్రారంభానికి రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ–వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## పులి పిల్లలతో ప్రధాని

**మొదటిపేజీ తరువాయి..**

అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

## సుప్రీంకోర్టు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..**

పశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా? ఆపరేషన్ సక్సెస్ ,పేషంట్ డెడ్ అనే తీరుసరికాదని జస్టిస్ బీఆర్ గవాయి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి ఎంత సమయంకావాలో? చెప్పండి ఆపరేషన్ సక్సెస్ ,పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు అని బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం తన వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడమంటే రాజ్యంగమిచ్చిన విధులను నిర్వహించడంలో విఫలమైనట్లేనని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు విచారణను వాయిదా వేసింది. మరోవైపు గత వాదనల్లో తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే! తగిన సమయం సరైన సమయం అంటూస్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలంముగిసేదాకా ఆగుతారా! అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్లపై పూర్తివాదనలు విన్నాకే ఆ సరైన సమయంపై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్ కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని తెలిపింది.

## ఆర్టీసీ బస్సులకు మహిళా ఓనర్లు!

**మొదటిపేజీ తరువాయి..**

బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అక్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు శుభవార్తగా పరిగణించాలి.

## వ్యవసాయంపై అవగాహన లేని సీఎం

**మొదటిపేజీ తరువాయి..**

ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతు బీమా ప్రీమియం చెల్లించరు.. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిసస్తున్నది? కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరెంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. అసైన్డ్ పోడు భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతు భరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది.. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతు భరోసా నిధులు పడలేదు. మూడెకరాల వరకు రైతు భరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే.. మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు. పది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతు బీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడంలేదు? ఇది రైతు అనుకూల ప్రభుత్వమా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు బీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్ల లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి, పశువులకు మేతగా మారతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది. రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారు. మరి నీటికి, కరెంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

## బియ్యం కోటా పెంచండి!

**మొదటిపేజీ తరువాయి..**

కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సోమవారం తొలిరోజు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్. దాదాపు దాదాపు గంట పాటు వీరి సమావేశం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో పలు నీటి ప్రాజెక్టులపై ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంగళవారం కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన సీఎం రేవంత్, ఉత్తమ్.. సాయంత్రం ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకుంటారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..**

9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు. ప్రశ్నపత్రం పై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం 5-3-2025




# ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్ నిజాంపేటలో ఉంటున్న సింగర్ కల్పన**

**నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం**

**తలుపులు బద్దలు కొట్టి కాపాడిన పోలీసులు**



కూకట్ పల్లి మార్చి 4 నీలగిరి వార్త

ప్రముఖ సినీ గాయని, డబ్బింగ్ ఆర్టిస్ట్ కల్పన ఆత్మహత్యాయత్నం చేశారు. కల్పన నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి యత్నించారు. కల్పన హైదరాబాదులోని నిజాంపేటలో నివసిస్తున్నారు. ఆమె నిద్రమాత్రలు మింగి తన ఫ్లాట్ లో అపస్మారక స్థితిలో ఉన్నట్టు సమాచారం అందుకున్న కేపీహెచ్ బీ పోలీసులు వెంటనే స్పందించారు. కల్పన ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఆమెను కాపాడారు. కల్పన ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆత్మహత్యకు యత్నించడానికి గల కారణాలు ఏంటనేది తెలియాల్సి ఉంది. కాగా, ఓ ఇంటర్వ్యూలో తాను గతంలో కూడా ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నట్టు కల్పన వెల్లడించారు. తాజాగా, కల్పన తలుపు తీయకపోవడంతో ఇరుగుపొరుగు వారు... చెన్నైలో ఉన్న ఆమె భర్త ప్రసాద్ కు ఫోన్ చేయడంతో, అతడు చెన్నై నుంచి బయల్దేరి హైదరాబాద్ వచ్చినట్టు తెలుస్తోంది. ఆమె భర్త ప్రసాద్‌ను పోలీసులు విచారిస్తున్నారు.

# టోల్ వసూల్ పై గ్రామస్తుల ఆందోళన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మేము లోకల్ మా వద్దే టోల్ వసూలు చేస్తారా అంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కాసేపు టోల్ గేట్లను తెరిచి వాహనాలను ఉచితంగా పంపించడంతో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మంగళవారం భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామస్తులు జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద ఆందోళనకు దిగారు.

గతంలో పనిచేసిన సిబ్బంది తమ వద్ద టోల్ వసూలు చేయలేదని, దీంతో తాము కూరగాయలను తీసుకువెళ్లేవారిమని గ్రామస్తులు తెలిపారు. ఇప్పుడు సిబ్బంది మారడంతో కొత్తగా వచ్చిన వారు గ్రామస్తుల వద్ద కూడా టోల్ వసూలు చేయడంతో తమ కూరగాయల గంపలను ఎలా తీసుకువెళ్లాలని గ్రామస్తులు ప్రశ్నించారు. తాము లోకల్ కావడంతో టోల్ వసూలు నుండి మినహాయింపు ఇవ్వాలని కొత్తగా వచ్చిన మేనేజర్ ప్రకాష్ కు వినతిపత్రం అందజేశామని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా లోకల్ గా ఉన్న తమ వద్ద టోల్ వసూలు చేయరాదని, లేదంటే మళ్లీ ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. టోల్ ప్లాజా మేనేజర్, సిబ్బంది గ్రామస్తులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని సముదాయించడంతో అక్కడి నుండి గ్రామస్తులు వెళ్లిపోయారు.

# మల్కపేట రిజర్వాయర్‌కు నీటి విడుదల

**పభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో మిడ్ మానేర్ నుంచి మల్కపేట**

**రిజర్వాయర్ కు మొదలైన నీటి పంపింగ్**

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుండి కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ కు అధికారులు నీటిని విడుదల చేయడం జరిగింది రైతులకు నీటి విడుదల కోసం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేక చొరవతో రైతులకు సాగు నీటిని రైతులకు విడుదల చేయడం జరిగింది కాగ మల్కపేట రిజర్వాయర్ కి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.

# మల్కపేట రిజర్వాయర్ పరిధిలో నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్







నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మల్కపేట రిజర్వాయర్ లోకి నీటి విడుదలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపిన సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ 48 గంటల్లో నీళ్లు విడుదల చేసి పంటలకు సాగునీరు అందించకపోతే మంత్రి ఉత్తమ్ కుమార్ చాంబర్ ఎదుట ధర్నా చేస్తామని కేటీఆర్ హెచ్చరించడంతో కదిలిన యంత్రాగం మిడ్ మానేర్ నుంచి మల్కపేట రిజర్వాయర్‌లోకి నీటి విడుదలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపిన సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ బోయినపల్లి మండలంలోని మిడ్ మానేర్ నుంచి ఈ రోజు 0.5 టీఎంసీ నీటి విడుదలకు ఏర్పాట్లు ఈ నీరు మల్కపేట రిజర్వాయర్‌కు చేరుకున్న వెంటనే దీని పరిధిలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని మైసమ్మ చెరువు సింగసముద్రం చెరువులకు చేరనున్నాయి.

# అధిక వడ్డీలతో రెచ్చిపోతున్న వడ్డీ వ్యాపారులు

**వడ్డీ వ్యాపారాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్య తీసుకోవాలి.. సామాన్య ప్రజలు**



కూకట్ పల్లి మార్చి 4 నీలగిరి వార్త

బారా, మీటర్ కట్టింగ్ వడ్డీ వ్యాపారులు రెచ్చిపోతున్నారు.

అధిక వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను వేధిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంగా నీరుకుళ్ళ కామారం గుడెప్పాడ్ పెంచికలపేట గ్రామాలలో వడ్డీ వ్యాపారుల అక్రమ దందా మూడు పూవులు ఆరు కాయలు అన్న చందంగా నడుస్తున్నది. ఉదాహరణకు పదివేల రూపాయలు తీసుకుంటే అందుకు వడ్డీ ₹10 నుండి 15 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు అంటే నెలకు పదివేలకు 1500 వడ్డీ వసూలు చేస్తున్నారు. నెలమెత్తి ఒకరోజు ఆలస్యమైన అది డబల్ అవుతుంది. మండలంలో అధిక వడ్డీ, బారా, మీటర్ కట్టింగ్ వ్యాపారులపై పోలీసుల నిఘా కరువైందని పలువురు మహిళలు కంటతడి పెట్టారు. వడ్డీ వేధింపుల విషయంలో బాధితులు పోలీసులకు సమచారం ఇవ్వాలని చూస్తే వడ్డీ వ్యాపారులు బెదిరింపులకు దిగుతున్నారని వారు వాపోయారు. ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మితిమీరినవి వడ్డీల వసూళ్లు, బాదుతున్న చక్రవడ్డీలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని పలువురు వేడుకుంటున్నారు. ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గుడేపాడు పెంచికలపేట్ కామారం గ్రామాలలో పోలీస్ అధికారులు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని మధ్యతరగతి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా నీరుకుళ్ళ గ్రామంలో ఫైనాన్స్, వడ్డీ వ్యాపారులు అధిక వడ్డిలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్లు స్థానికులు మీడియాకు వెల్లడించారు.

అధిక వడ్డీల కారణంగా ఆత్మకూరు మండల కేంద్రంలో సర్వం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా అలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజల అవసరాలు, వారి నిస్సహాయతలను వారికి అనుకూలంగా మార్చుకుంటూ వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ వారిని పీడిస్తున్న సంఘటనల పట్ల కఠినంగా వ్యవరించాలని సామాన్య ప్రజలు వేడుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వడ్డీ వ్యాపారుల పట్ల నిఘా పెట్టాలని వారు తెలిపారు. అదే సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా చిట్టీలు నడిపే వారిపట్ల చర్యలు తీసుకోవాలని సామాన్యులు కోరుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, బెట్టింగ్స్, అధిక వడ్డీ వ్యాపారులు, అక్రమ వ్యాపారం నిర్వహించే వారి పట్ల నిఘా పెట్టాలని రిజిస్టర్ చిట్టీలు కాకుండా జీరో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడే వారి పట్ల, నిబంధనలు పాటించకుండా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వ్యవరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి వ్యాపారుల కారణంగా ఎంతో మంది ఆర్థిక ఇబ్బందులకు గురై మానసికంగా వత్తిడులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.

# కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్

**శాంతి భద్రతల పరిరక్షణలో భాగముగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త

కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ వెల్లడి

భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మరియు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ ఆదేశానుసారం కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో కామరెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్, డైలీ మార్కెట్, సుభాష్ రోడ్, పాన్ చౌరస్తా బడా మసీద్, నిజాంసాగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, రైల్వే గేట్ బతుకమ్మ కుంట, పాత బస్టాండ్ మరియు తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నరహిస్తున్నారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ లు సంతోష్ కుమార్, కృష్ణ, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎఎఫ్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది 145 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

# సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా యూజీసీ గైడ్ లైన్స్

- **వర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసే కుట్రలు**
- **ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు రఘురాం**
- **రాష్ట్రాల హక్కులను కాల రాసే నిర్ణయాలు**
- **యూజీసీ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి డిగ్రీ కాలేజ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండాను వర్సిటీలలో అమలుపరిచేందుకు కుట్రలు చేస్తుందని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలు రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం తెలిపారు.

మంగళవారం రోజున కామారెడ్డి డిగ్రీ కాలేజ్ ముందు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం మాట్లాడుతూ, కేంద్రంలో మోదీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానిలో భాగమే విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తూ జాతీయ విద్యా విధానం పేరుతో విద్య కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ఆచార్యుల నియామకాలు, పదోన్నతి కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణ పేరిట యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) జనవరి 6న ముసాయిదా డ్రాఫ్ట్‌ను విడుదల చేసిందని, విద్యలో కేంద్ర, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు ఉంటూ రాష్ట్రాల హక్కులను, నిర్ణయాధికారాన్ని బలహీన పరుస్తూ మొత్తంగా ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. పూర్తిగా గవర్నర్ చేతిలో వీసీల నియామకాలు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఇప్పటి వరకూ వైస్ ఛాన్సలర్ (వీసీ)ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ వేస్తూ వస్తోందని, ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదించిన సభ్యుడు, యూనివర్సిటీ కౌన్సిల్ ప్రతినిధి ఉంటున్నారని, ఈ సెర్చ్ కమిటీ సీనియారిటీ, అర్హతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ముగ్గురు పేర్లను సూచిస్తుంది. ఆ ముగ్గురు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపుతుందని, ఆ ముగ్గురిలో ఒకరిని గవర్నర్ వీసీగా ఎంపిక చేస్తారు. కానీ ఇప్పుడు యూజిసి 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర యూనివర్సిటీలు రాష్ట్ర అసెంబ్లీ చట్టం ద్వారా ఏర్పాటు చేయబడతాయని రాష్ట్ర ప్రభుత్వమే యూనివర్సిటీలకు నిధులు కేటాయిస్తుందని కానీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ల ను నియమించి ఆర్ఎస్ఎస్ భావజాలానికి చెందిన వారిని ప్రొఫెసర్లుగా రిపోర్టు చేయడానికి కుట్రలు చేస్తున్నారని దీనిని రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి వ్యతిరేకించాలని వారు అన్నారు. యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదని, 'నెట్' అవసరం లేకుండా 'మాస్టర్స్ డిగ్రీ' ఉంటే చాలు అంటూ 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యూజీసీ%-%నెట్‌లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొనడం బాధాకరమని అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఒకొక్కటిగా తన అధీనంలోకి తీసుకుంటూ రాష్ట్రాలపై తన విధానాలను బలవంతంగా రుద్దుతోందని దుయ్యబట్టారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వాలు గవర్నర్‌లతో వీసీల నియామకం పై వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నాయని, ఆ రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని కేంద్రంపై, యూజీసీ వత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కామారెడ్డి జిల్లా కన్వీనర్ శివప్రసాద్,నాయకులు నవీన్ కృష్ణ, గణేష్ ,నవీన్ పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భయపడొద్దు

**కోళ్లకు దాన, నీళ్లు సరైన సమయంలో అందించకపోవడం నిర్లక్ష్యం**

**జిల్లా పశు సంవర్తక శాఖ అధికారి ఎస్ వెంకటయ్య**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 24:



మెదక్ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భయం లేదు.జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి మెదక్ జిల్లా ఎస్ వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బర్డ్ ఫ్లూ అనే వ్యాధి ఎవియాన్ ఇన్ఫ్లుఎంజ అను వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇది వలస పక్షుల ద్వారా పకులకు మాత్రమే కాకుండా జంతువులకు మనుషులకు సోకుతుంది.వ్యాధి హెచ్ ఎస్ ఎన్ ఐ.పక్షులలో షోకి ప్రాణాంతక వ్యాధి. ఇది పశులలో సోకిన పది రోజుల పాటు లాలజలములో,విసర్జక వ్యర్థములలో వైరస్ రూపంలో ఉంటుంది.ఈ వ్యాధి సోకిన కోళ్లలో తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు,శ్వాస ఆడ కపోవడం,జ్వరం, దగ్గు, కండరాల నొప్పులు విరేచ నాలు వంటి లక్షణాలతో మరణిస్తాయి.ఈ వైరస్ గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి.మనుషులకు సులభంగా వ్యాపించదు. వ్యాధి సోకిన కోళ్లత సన్నిహితంగా ఉన్న ఎడల వ్యాధి బారిన పడతారు.ఈ వ్యాధి సోకిన కోళ్ళ యొక్క పచ్చి గుడ్డును కాని చికెన్ కాని తీసుకోవడం వలన వ్యాధి సోక ప్రమాదం ఉంది.కావున గుడ్డును మరియు చికెన్ ను 75 డీగ్రీల సెంటీగ్రేడ్ పైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం వలన వైరస్ చనిపోతుంది కావున అట్టి ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు.

ఈ మధ్య కాలంలో జిల్లాలో కొల్చారం మండలం నాయిని జలాలపురం గ్రామంలో మరియు టేక్మల్ మండల ఏల్లుపేట్ గ్రామంలో 3 రోజుల నుండి దాణా మరియు నీళ్లు అందిచాకపోవడం మూలాన తీవ్రమైన దాణా కొరత వలన కోళ్లలో రోగ నిరోదక శక్తి తగ్గటం వలన కొక్కర రోగం మరియు కాక్సిడియోసిస్ వలన మృతి చెందినివని ప్రాదమికంగా నిర్ధారించడం జరిగినది. అట్టి కోళ్ళ రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించడం జరిగినది.

కోళ్లతో సన్నిహితంగా ఉండి పౌల్ట్రీ రైదులు చేతులకు గ్లాసులు మాస్కులు లేకుండా జబ్బు చేసిన కొల్లను గాని చనిపోయిన కోళ్లను గాని తాకరాదు.20 నుండి 30 సేకన్లు పాటు చేతులను సబ్బుతో గాని సానిటైజర్ తో గానీ శుభ్రపరచుకోవాలి.షెడ్ చుట్టూ సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లాలి.షెడ్ లోపల సానిటైజర్ ఉపయోగించాలి. హఠత్తుగా కోళ్ళు మరణాలు సంభవించినచో జనవాస ప్రాంతాలలో గాని బహిరంగ ప్రాంతాలలో సడవేయరాడు. 6 పీట్ ల గొయ్యి తీసి సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లి పాతిపెట్టాలి లేదా కాల్చి వేయాలి.షెడ్ లోపలకి కొత్త వ్యక్తులను దాణా,గుడ్లను రవాణా చేసే వాహనన్ని అనుమతించ రాదు.షెడ్ లోపల ప్రదేశంను సోడియం హైపోక్లోరైడ్ లేదా పార్మాలిన్ ద్రావణంతో శుభ్రపరచుకోవాలి. గుడ్డును చికెన్ ను 70 డిగ్రీల సెంటీగ్రేడ్ సైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు అని తెలిపారు.

## లింగంపల్లి ఫ్లైఓవర్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి

**కెసిఆర్ కృషితోనే లింగంపల్లిలో ఫ్లైఓవర్ నిర్మాణం**

**బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



త్వరలో అందుబాటులోకి రానున్న లింగంపల్లి ఫ్లైఓవర్ కు తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టాలని బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించి ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రము సాధించే వరకు మొక్కవోని దీక్షతో కృషి చేసారని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును వెంటనే ప్రభుత్వం లింగంపల్లి ఫ్లైఓవర్ కు పెట్టాలన్నారు. తెలంగాణ మహనీయులను భవిష్యత్తు తరానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. లింగంపల్లి ఫ్లైఓవర్ కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెట్టాకే ప్రారంభించాలని వెల్లడించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాడు సీఎంగా కెసిఆర్ చేసిన కృషి ఫలితంగా లింగంపల్లి ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. కేంద్రంను ఒప్పించి లింగంపల్లి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు ప్రయత్నం చేసారని రవీందర్ యాదవ్ అన్నారు. లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కు వెంటనే ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టి తెలంగాణపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టక పోతే పోరాటం తప్పదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

## మల్కా కొమురయ్య టీచర్స్ ఎమ్మెల్సీ విజయం సందర్భంగా బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో సంబరాలు

**వేములవాడ పట్టణంలో బిజెపి కార్యకర్తలు ఘనంగా సంబరాలు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో మల్కా కొమురయ్య టీచర్స్ ఎమ్మెల్సీ విజయం సందర్భంగా బిజెపి పట్టణ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ సారధ్యంలో బిజెపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా టపాసులు కాల్చి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో బాధ్యతగల టీచర్లు పెద్ద ఎత్తున బిజెపికి మద్దతు తెలిపి కొమురయ్యని గెలుపు ఇవ్వడం రానున్న మున్సిపల్ ఎన్నిక కావచ్చు రాష్ట్ర ఎన్నికలు కావచ్చు బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మోడీ పవర్ దేశం మొత్తం నడుస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ మంచి సేవ భావం కలిగిన కొమురయ్య గారిని గెలిపించడం బిజెపి గెలుపుక ప్రారంభం రాష్ట్రం లో ఎన్నిక ఏదైనా బిజెపి గెలవడం ఖాయమని బాద్యత గల టీచర్ల ద్వారా సంకేతం ఇవ్వడం జరిగిందిఅని అన్నారు ఈ ఎన్నిక కోసం బండి సంజయ్ ఎన్నికల గప్రారంభం అయిన 15 రోజులు గా కరీంనగర్ లోనే ఉండుకుంటే మా అందర్నీ దిశానిర్దేశం చేసుకుంటూ ఈ గెలుపుకు బాటలు వేయడం జరుగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధిక వైభవ్ బాలరాజు పిన్నింటి హన్మండ్లు గుడిసె మనోజ్ మైలారం శీను జవ్వాజి శేఖర్ సగ్గు రాహుల్ నామాల శేఖర్ బోనాల శివ నేరెళ్ల సాయి బిల్లా కృష్ణహరి బుర్ర మనీష్ తడుక రాజు అన్నం నర్సయ్య బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగిందీ.



## 8న మెదక్ జిల్లా కోర్టులో రాచి మార్గమే రాజమార్గం అన్ని న్యాయ స్థానాల జాతీయ లోక్ అదాలత్

**సీనియర్ సివిల్ జడ్జి జితేందర్**






నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 04:

మెదక్ జిల్లా కేంద్రం కోర్టులో జాతీయ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు ఈనెల 8 వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయ స్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తెలిపారు. మంగళవారం మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8 న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ మార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది.జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయ స్థానాల లోనే ఏర్పాటు చేశామని చెప్పారు.వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు,భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు,చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం అని అన్నారు.అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించు కోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి,పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే,పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని,విలువైన సమయం,మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరంతో ఉన్నటువంటి వారు,న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు.ఈ లోక్ అదాలత్‌లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు.కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయ సమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు.దీని మీద అప్పీలుకి వీలులేక పోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్‌ని విజయవంతం చేయాలని,ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుంది. అని వివరించారు.

## దిగువ కెనాల్ రాకపోవడంతో మరణమే శరణ్యం అంటున్న రైతన్నలు

**పేరుకే రైతు రాజు**

**సమయానికి నీరు అందక అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలు**

**పొట్ట దశలో ఉన్న పంటలు చేతికి అందుతాయో లేదో అన్న సంకోచంలో అన్నదాతలు**

**ఇంకొక నెల తర్వాత పంట చేతికి వస్తుందని రైతుల ఆవేదన**

**బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

యాసంగి పంటతో అయిన చేసిన అప్పులు మరియు ఇప్పుడు పెట్టుబడులకు తెచ్చిన అప్పులను తీర్చి వారి యొక్క కుటుంబాలను కాపాడుకోవాలని ఆశతో ఉన్న రైతన్నలకు అన్యాయం జరుగుతుంది వేసిన పంట పొట్ట దశ నుండి ఇంకొక నెలలోపు చేతికి అందుతుంది అనుకునే క్రమంలో నీరు రాక పొట్ట దశలో ఉన్న పైరు ఎండిపోవడం చూసి మరణమే శరణ్యం అంటున్న అన్నదాతలు నీరు అందక ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్నలకు వెంటనే నీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని లేనియెడల వారి రైతే రాజుగా పిలిచే రైతన్నలకు చేయూత మరియు వారి హక్కుల కోసం బిజెపి పార్టీ పోరాడుతుందని ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో రైతుల తరపున ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం ఎద్దు ఏడిసిన ఏవుసం రైతు ఎడిసిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదు అని గుర్తు పెట్టుకోండి చివరగా రైతుల పార్టీ భారతీయ జనతా పార్టీ వారికి తక్షణమే దిగువ నీటిని పొలాలకు వదలాలని లేని యెడల రైతుల పక్షాన మండలంలో మేము మా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలం రైతులను ఏకం చేసి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో కంచర్ల శంకరయ్య జనగాని కిష్టయ్య అడేపు శ్రీ వర్ధన్ కోడం రమేష్ చిదురాల వెంకటేష్ అల్లి కుమార్ చదిరం రాకేష్ ఠాకూర్ శ్యాంసింగ్ ఎడ్ల రాగుతం రెడ్డి అంబ్రీరు శ్రీనివాస్ కొమ్మిడి లచ్చిరెడ్డి బొక్కల పార్టీ కుమార్ సాతూరి సురేందర్ పోలు బిక్షపతిమంతుర్తి తిరుపతి రైతులు భాషబోయిన బిక్షపతి చిలువేరి రవి మద్దెబోయిన రవి కుక్కల ఐలయ్య కొక్కు రవి కుక్కలఐలయ్య పాల్గొన్నారు.

## కేజీబీవి పాఠశాలను సందర్శించిన చేవెళ్ళ నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబ్ పేట్ మండలంలోని కేజీబీసీ పాఠశాలలో ఎలుకల కాటు గురైన విద్యార్థులను . భీమ్ భరత్ పరామర్శించడం జరిగింది. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని ఎంఈఓ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ గారికి చెప్పడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే చెప్పాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, సామ వెంకట్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , ఇక్బాల్ , సంజీవ్ రెడ్డి , కర్ణం రఘు, గణపురం ప్రసాద్,బందయ్య గౌడ్, శేఖర్, లక్ష్మణ్ ,అశోక్, శ్యామ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు...

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది

**ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి:

మంగళవారము సమీకృత కార్యాలయ సమావేశము హాలునందు ఏం పి ఓ లు ,పంచాయతి సెక్రటరి ల తో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని , అర్బన్, రూరల్, గ్రామ పంచాయతి లలో లే అవుట్ రేగులరైజేషన్ 25 % స్కీం పై అవగాహనా కలిపించుకొని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో సేకరించిన దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. మున్సిపల్ , కలెక్టరేట్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.మండలం వారిగా పెండింగ్ ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు,

ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జాకీర్ అహమ్మద్, బలరం నాయక్, వెంకటయ్య, విక్రం సింహ రెడ్డి మున్సిపల్ కమీషనర్ లు , సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోయిని హనుమన్లు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ . కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్, సీనియర్ నాయకులు మన్నె వెంకట్, చిన్న గౌడ్ ,హరీష్ కుమార్, మాని తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ వాణి విద్యాలయంలో ఆకట్టుకున్న జాతీయ సైన్స్ డే వేడుకలు

**అబ్బురపరిచిన విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలు**

**కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎంఈఓ కిషన్ ఈఎన్టీ వైద్య నిపుణులు వెంకట్‌బి**

**కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి పిల్లి మహేష్**

**తల్లితండ్రుల ప్రోత్సాహంతోనే సైన్స్ ఎగ్జిబిషన్ తయారు చేశామని విద్యార్థుల వెల్లడి**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయం హైస్కూల్లో సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ డే వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ మండల విద్యాధికారి కిషన్ ఈఎన్టి వైద్య నిపుణులు వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రదర్శించగా గైడ్ టీచర్లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులకు తోటి విద్యార్థుల తల్లిదండ్రులకు వారు తయారు చేసిన పరికరాలు ప్రయోగాలను ఆ పరికరాల ఉపయోగాలను వివరించారు నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇందులో తాము తయారు చేసిన పరికరాలను తోటి విద్యార్థులకు వివరించడం కూడా చాలా కొత్త అనుభూతిని అందిస్తుందని విద్యార్థులు తమ అనుభవాలను వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఎగ్జిబిషన్ ప్రదర్శనను తయారు చేయగలిగామని వారి సూచనలు సలహాలు తమకు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కిషన్, వైద్య నిపుణులు వెంకట్ మాట్లాడుతూ సైన్స్ అంటేనే చీకటి నుంచి వెలిగులోకి తీసుకువెళ్లే సాధనమే సైన్స్ అని తెలిపారు. సైన్సు పట్ల, విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని, రాబోయేటటువంటి పదవ తరగతి పరీక్షలకు ఎటువంటి భయం లేకుండా సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్ మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతీ సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించ గలుగుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి ఆమోదం తెలిపిన ప్రధానికి ధన్యవాదాలు: రాజు బలవంతుల

### ఓరుగల్లు చిరకాల కోరిక నెరవేర్చిన కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు



కూకట్ పల్లి మార్చి 4 నీలగిరి వార్త

మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి ఆమోదం తెలిపిన ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపిన ఆత్మకూర్ భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ మామునూరు విమానాశ్రయాన్ని కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింది అని ఇది ఓరుగల్లు జిల్లా చిరకాల స్వప్నమని ఆత్మకూరు మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు హార్షం వ్యక్తం చేయడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు మరియు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మరియు కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కృషితో మామునూరు విమానాశ్రయం ఏర్పాటు దిశగా అడుగులు వేయడం ఓరుగల్లు ప్రజలకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం బహుమతిగా ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు.దీనికి ఓరుగల్లు ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని రాజు బలవంతుల అన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ టి ఎన్ జీ ఓ కాలనీ లో రూ.45 లక్షల రూపాయల అంచనావ్యయం తో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ' టి ఎన్ జీ ఓ కాలనీ లో కొత్త శోభ వచ్చినది అని ,విధి దీపాల వెలుగులు, ప్రకాశవంతమైన కాంతులు కాలనీ లో విరాజిల్లుతూ కొత్త శోభను సంతరించుకుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా రాత్రి సమయంలో వాహన దారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,గచ్చిబౌలి డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ ఈఈ మల్లికార్జున్ ,డిఈ కవిత, నాయకులు కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పటి చందానగర్ సిఐ కబ్జాపై చట్టప్రకారం చర్యలు తీసుకోండి

### - డిప్యూటీ కలెక్టర్ వెంకారెడ్డికి తిరిగి ఫిర్యాదు చేసిన 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

చందానగర్ స. నెం. 27, శ్మశాన ప్రభుత్వ భూమి. అప్పటి సిఐ క్యాస్ట్రో ఎలాంటి అనుమతులు లేకుండా, భూమి కేటాయింపులు లేకుండా ఏకపక్షంగా స్థానికులు అభ్యంతరపెడు తున్నా, జీహెచ్ఎంసీ డ్రైనేజీపై నిబంధనలకు విరుద్ధంగా 1 కోటి రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడని, ఓ పోలీసు అధికారి ఇలా అక్రమ నిర్మాణం చేయడం తప్పు డు సంకేతాలని చ్చిందని కసిరెడ్డి భాస్కరరెడ్డి డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తేవడంతో ఆయన సాను కూలంగా స్పం దించారు. కబ్జాలు చేసే వారిపై కేసులు పెట్టే సిఐనే కబ్జా చేస్తే ఎవరికి చెప్పుకోవాలని ఈ సందర్భంగా 'జనం కోసం' డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తేవడంతో%ా%ఆయన వెంటనే రిపోర్టు సబ్మిట్ చేయాలని గిర్దావర్ ను ఆదేశించారు.

# ఉన్నత చదువుల కోసం విద్యార్థికి లాప్టాప్ అందజేత



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన ముసిని అంజన్ కుమారుడు రిషికేష్ విద్యార్థి కి పట్టణానికి చెందిన సముద్రాల మణెమ్మ మారయ్య సేవా ట్రస్ట్ అధ్యక్షులు సముద్రాల ధనంజయ ఎల్ఐసి జెడ్ ఎమ్ క్లబ్ మెంబర్ ఇమ్మడి భద్రయ్య, షిరిడి సాయిబాబా దేవాలయ ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్, లయన్ బెజవాడ నరేందర్ ,లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ దాచేపల్లి రాధాకృష్ణ, న్యాయవాది జూలూరు పండరినాథ్ లు కలిసి విద్యార్థికి 40 వేల రూపాయల విలువగల లాప్టాప్ ను మంగళవారం స్థానిక శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాప్టాప్ ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అల్లంపల్లి నరసింహ శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జిని పరిశీలన

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి నిత్యం ప్రజలతో కలిసి పనిచేస్తున్నారు. ఈ క్రమంలో 10వ రోజు ప్రజా సమస్యల పర్యటనలో భాగంగా లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జిని పరిశీలించారు.

**బ్రిడ్జి పనుల్లో నిర్లక్ష్యం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

- లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి పనులు నిదానంగా సాగుతుండటంతో ప్రజలు, వాహనదారులు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- పనుల్లో నాణ్యత లేకపోవడం, మురుగు నీరు నిల్వ ఉ ండటం, వ్యర్థ పదార్థాలు తొలగించకపోవడం వల్ల రోడ్లు అపరిశుభ్రంగా మారాయి.
- రోజూ భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వడం, ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**జనసేన పార్టీ డిమాండ్లు:**

- ✓ లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి పనులను తక్షణమే పూర్తి చేయాలి
- ✓ ట్రాఫిక్ నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకుని, సిబ్బందిని ఏర్పాటు చేయాలి
- ✓ వ్యర్థ పదార్థాలను తొలగించి, రహదారులను శుభ్రంగా ఉంచాలి

- రోడ్లు సరిగా లేకపోతే 40 అంతస్తుల హైరైజ్ టవర్లకు అనుమతులు ఎలా ఇచ్చారు?

శేరిలింగంపల్లి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని డాక్టర్ మాధవరెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జనసేన నాయకులు ఉలిసి



శ్రీనివాసరావు రాహుల్ రామాంజనేయులు సాయి వెంకట్రావు అడ్డాల భూలోకరావు సురేష్ జన సైనికులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమ కళాకారులకి ఇచ్చిన హామీలను అమలు చేయాలి



### కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ లోని తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని తదనంతరం బద్దిపోచమ్మ తల్లికి దండం పెట్టుకోని కళాకారులు పోస్ట్ కార్డులతో ర్యాలీగా వెళ్లి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం చేరు చేరుకున్నారు తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి పోస్ట్ బాక్స్ కు పూలదండ వేసి పోస్ట్ బాక్స్ లో పోస్ట్ కార్డులను వేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్లపోశెట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 250 గజాల జాగా ఉద్యమ సారదులుగా గుర్తించి నెలకు 25వేల గౌరవ వేతనం అర్హులైన వారికి సాంస్కృతిక సారథిలో 1000 మంది కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని మన ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసినారు. ఈనెల 9వ తేదీన హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మిలియన్ మార్చ్ స్ఫూర్తి ప్రతిజ్ఞ దివస్ గా కార్యక్రమాన్ని రాష్ట్రంలోని కళాకారుల ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రాములు ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొంగోని ఆంజనేయులు గౌడ్ డాన్స్ మాస్టర్ వారాల దేవయ్య జిల్లా అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా ఉద్యమకారుల ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్ నృత్య కళానికేతన్ ప్రధాన కార్యదర్శి వెదిరె రవి రచయిత గాయకులు పుల్కం లచ్చయ్య రంగస్థల నటులు ఎర్ర రవిరాజా జానపద నృత్య కళాకారులు అన్నారపు హరీష్ డాన్స్ మాస్టర్ ఆడెపు చెందు రంగస్థల నటులు తదితర కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేసారు.

# నిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమం




నీలగిరి వార్త పాలకీడు

నిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమం ను ( క్షయ వ్యాధి రహిత భారత దేశం కోసం) పాలకవీడు మండలంలో మంగళవారం బొత్తలపాలెం గ్రామపంచాయితీ వద్ద ప్రారంభించారు.

ఈ కార్య క్రమం లో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు %ఉ %వారి కుటుంబ సభ్యులకు, దగ్గు, దగ్గితే రక్తం పడటం, రాత్రి పూట జ్వరం తో కూడిన చెమటలు పట్టడం, ఆయాసం,ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు వున్న ప్రతి ఒక్కరూ క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవాలి అని పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్,పి. నాగిని తెలిపారు. తెమడ పరీక్షలు,చేస్ట్ ఎక్స్- రే లు,రక్త పోటు,మధుమేహం పరీక్షలు నిర్వహించారు. 05-03-2025 రోజు గుడు గుంట్లపాలెం , 06-03-2025 రోజు పాలకవీడు,07-03-2025 రోజు కల్మేట్ తండ,08-03-2025 రోజు మీగడం పాడు తండ లో క్యాంప్ వున్నదని తెలిపారు. లక్షణాలతో వున్న వారు పరీక్షలు చేయించుకోవాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ దైద వెంకటేశ్వర్లు, ఎంఎల్ హెచ్ పి. జి. దివ్య, పి.రమ్య, డాక్టర్. టిబి కోఆర్డినేటర్ బి.ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ జి.ఎం. నరసయ్య, కె.మమత ఎస్ టి ఎస్, ఎం.కిరణ్ ఎస్ టి ఎస్, ఆర్.నాగేంద్రమ్మ ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి వి.బాబు, ఆశ వర్కర్లు పి.జ్యోతి, పి.లలిత, జి.సునీత, జి.మరియమ్మ, వి.నాగమణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు కష్టపడి చదివి జీవితంలో ఎదగాలి

### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచన మేరకు సువెన్ ఫార్మా కంపెనీ వారు స్పందించి సూర్యాపేట పట్టణంలోని ఎస్సి గురుకుల బాలికల హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణాన్ని సిఎస్ ఆర్ నిధులతో నిర్మాణం చేపట్టడం హర్షణీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. బాలికల గురుకుల కళాశాల హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణం గురించి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సువెన్ ఫార్మా యాజమాన్యం దృష్టి కి తీసుకుని వెళ్లారని, అయితే అప్పటికే సువెన్ ఫార్మా మరికొన్ని పనులు ఒప్పుకోవడం వలన ప్రహరీ గోడ నిర్మాణం ఆలస్యం జరిగిందని అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు తమ చదువులో రాణించాలని, బట్టీ పట్టి చదవడం కాకుండా సబ్జెక్టుపై పట్టు సాధించాలని, విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ తాను పదవి తరగతిలో గోల్డ్ మెడల్ సాదించానని, ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకు, ఇంజనీరింగ్‌లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో టాపర్‌గా నిలిచానని అన్నారు. తాను యుకె, కెనడా, అమెరికాలలో ప్రసిద్ధి చెందిన కార్పొరేట్ సంస్థలలో పనిచేశానని అన్నారు. క్యాపిటల్ వన్ బ్యాంకులో ఏడువేల మంది సిబ్బందికి ఇంచార్జ్‌గా పనిచేశానని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు సేవ చేయా లనే ఉద్దేశంతో ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు. సూర్యాపేటలో ప్రముఖ కంపెనీల ఏర్పాటు కు ఆయా కంపె నీల యాజమాన్యంతో సంప్రది స్తున్నట్లు చెప్పారు. సూర్యాపేటలో ఐటీ, ఫార్మా ఇతర పరిశ్రమలు తీసుకుని వస్తానని, స్మాల్, మీడియం స్కేల్ పరిశ్రమల ఏర్పాటు కు తనవంతు కృషి చేస్తానని, సూర్యాపేటలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి ఎన్ ఆర్ ఐలను ఆహ్వానించి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పన చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మాజీ కౌన్సిలర్ లు బైరు శైలేందర్, పోలగాని బాలు, అనంతుల యాదగిరి, జహీర్, కుంభం రాజేందర్, వేములకొండ పద్మ, శభరినాథ్, నాయకులు అబ్దుల్ రహీం, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్, చెంచల నిఖిల్, కోల నాగరాజు, కెవిపిఎస్ గోపి, సువెన్ ఫార్మా కంపనీ అసోసియేట్ హెడ్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ వెంకటరమణ, పిఆర్ వొ సైదులు, కృష్ణ, జీవన్ నాయక్, ఎస్ సి సంక్షేమ అధికారి లత, హాస్టల్ వార్డెన్ వాణి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



# మర్యాద పూర్వకంగా



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గాంధీభవన్లో నేడు టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఎంపీసీ చైర్మన్ ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్ , శేర్లింగంపల్లి కాంగ్రెస్ నాయకులు రాజేంద్ర .

# అక్రమ కేసులతో అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### ప్రజా భవన్ ముట్టడికు బయలుదేరిన అంగన్వాడి టీచర్ల అరెస్టు

### సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్



నీలగిరి వార్త పాలకీడు

మంగళవారం అంగన్వాడి సమస్యలపై ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరినటువంటి అంగన్వాడీ టీచర్స్‌ను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యని సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ పేర్కొన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ టీచర్స్ వారి వేతనాలు పెరగాలని కూరగాయలు గ్యాస్ సంబంధిం చిన డబ్బులు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భంలో ప్రస్తుత శిశు సంక్షేమ మంత్రి సీతక్క హాజరై మీరు కోరుతున్న టువంటి న్యాయమైన కోరికలని మద్దతిచ్చారని ఆయన తెలిపారు ఆ డిమాండ్స్ పైనే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ అక్రమంగా అరెస్టు చేయటం ఏంటని ఆయన ప్రశ్నించారు అక్రమ కేసులతో అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్వయంగా నక్సల్బరీ ఉద్యమంలో పాల్గొన్న సీతక్కకు తెలుసని పాలకవర్గం చేతిలో పావుగా మారి అంగన్వాడి సమస్యల పరిష్కారానికి మీరు పరిష్కారం ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు అరెస్టులతో అక్రమ కేసులతో ఉద్యమాలను అణిచివేయాలని చూసిన కెసిఆర్ కు ఏ గతి పట్టిందో మీకు అర్థం చేసుకోవాలని ఉద్యమస్ఫూర్తిగా వచ్చిన సీతక్క ఆలోచించాలని లేనియెడల ఉద్యమాల ప్రభావం వాటి పర్యవసానం ఎలా ఉంటుందో సీతక్కకు తెలుసు అని ఆయన వివరించారు ఎప్పటికైనా అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి వేతనాలు పెంచాలని టిఏడిఏ బకాయిలు ఇతరత్రా గ్యాస్ బిల్లులు కూరగాయ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు




నీలగిరి వార్త పాలకీడు

పాలకవీడు మండలం, భవానిపురం " డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం" లో "54 వ జాతీయ భద్రతా వారోత్సవాల" ను 04.03.2025 మంగళ వారం నాడు, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) మరియు సేఫ్టీ కమిటి చైర్మెన్ అయిన.శ్రీనివాస రాజు , సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ నాగ మల్లేశ్వర రావ్ , సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి పి.యస్.రావ్ సంయుక్తంగా జెండా ఎగురవేసి, కంపెని కార్మికులు, స్టాఫ్, సెక్యూరిటి సిబ్బందితో కలిసి సంయుక్తంగా జాతీయ గీతాలాపన మరియు భద్రతా శపథం చేసి వారోత్సవాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ .శ్రీనివాస రాజు సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ నాగ మల్లేశ్వర రావ్ మాట్లాడుతూ 2025 సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన " వికసిత భరత్ కు భద్రతా మరియు క్షేమం చాలా కీలకం " గురించి వివరిస్తూ " 1948 లో మొదలై 1971 లో పూర్తీ స్థాయి భద్రతా నైపుణ్య మార్గదర్శకాలతో ఏర్పడిన మన "జాతీయ భద్రతా మండలి" యొక్క సూచనలకు అనుగుణంగా మరియు నవీకరిస్తున్న మార్పు, చేర్పుల తో కూడిన భద్రతా విధానాలను పాటిస్తూ, పని ప్రదేశాలలో, రోడ్లపై క్రమశిక్షణతో భద్రతను పాటిస్తూ తమతో పాటు అందరి కుటుంబాలను సురక్షితంగా ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితమైన కుటుంబం మరియు సమాజం దేశ ఆర్థిక ప్రగతికి మూలాధారం అని తెలియచేసారు. ఈ సందర్భంగా కార్మికులం దరూ కలిసి భద్రతా నినాదాలతో కర్మాగారం అంతటా ర్యాలీని నివహించగా, ఇట్టి 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారు అందరికి స్వీట్లు పంపిణి చేసారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



**నీలగిరివార్త, కొండమల్లేపల్లి:**
బుధవారం నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే కొండమల్లేపల్లి మండల విద్యార్థిని, విద్యార్థులకు, కొండమల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని, మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. మంచి భవిష్యత్తు కి ఈ పరీక్షలే పునాది లాంటిదని, పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:**
మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి మంగళవారం రోజున పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమము జరిగినది.ఈ కార్యక్రమానికి సహకరించినవారు చొంటి పద్మశ్రీ. మల్లు శేఖర్ రెడ్డి దంపతులు. నామిరెడ్డి రమేష్ రేడ్డి దంపతులు. కంభం నాగిరెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు. గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని గోపాలం. తురక మట్టయ్య. రాంబాబు చారి. ముడుంబై లక్ష్మి. ఎలమంచమ్మ. అరుణమ్మ. ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత**

**లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**




**దేవరకొండ నీలగిరి వార్త**
క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. పీఏపల్లి మండలంలోని అజ్మాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో లయన్ రేపాల మదన్మోహన్ ఆర్థిక సాయంతో అందించిన స్పోర్ట్స్ కిట్లను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగడం కోసం అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ సంస్థల యొక్క సహకారంతో స్పోర్ట్స్ కిట్టును సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలో క్రీడాశక్తిని గుర్తించి క్రీడల వైపు రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం జగదీశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, చీదేళ్ళ వెంకటేశ్వర్లు , లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ దాచేపల్లి రాధాకృష్ణ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

# కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ సీఈవో శిరీష

**"విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి"**

**పిల్లలతో మధ్యాహ్నం భోజనం చేసిన మండల అధికారులు**

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 04**

మునగాల: మునగాల మండల కేంద్రంలోనికస్తూరిబాపాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలకు అందించే ఆహారాన్ని మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందితోమాట్లాడుతూ, విద్యార్థులకునాణ్యమైన భోజనాన్ని అందించాలని పదవ తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలనిఆమెతెలిపారు, విద్యార్థులకు దుప్పట్లుపంపిణీ చేశారు.మునగాలమండలం తాడువాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మునగాల గ్రామం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మరియు పాఠశాలఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో యువతకు ప్రాధాన్యతనిచ్చి అధిక నిధులు కేటాయించాలి

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వార్షిక బడ్జెట్‌లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం రోజున కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామినిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి గురించి ఊసేత్తడం లేదని అన్నారు. రాబోవు వార్షిక బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించాలని, యువతకు ఉపాధి అవకాశాలకు 1000 కోట్ల రూపాయలతోలతో యూత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాక నోటిఫికేషన్స్, పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలండర్‌ను ప్రకటించినా ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ప్రతినిరుద్యోగ



యువతకు నిరుద్యోగ భృతి నాలుగువేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో తీవ్రమైన ఇబ్బందులుపడ్డారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు. యూత్ డిక్లేరేషన్ హామీలన్నింటిని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్, పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు.

# ధార్మిక పరిషత్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్**

**గంగు ఉపేందర్ శర్మ**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
దేవాలయాల అభివృద్ధికి అర్చకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధార్మిక పరిషత్ ను ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని కానీ అధికారులు తమ పెత్తనం పోతుందని సరైన నివేదికలు పంపడం లేదన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అర్చక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి 70 కోట్ల నిధులు కేటాయించారని గుర్తు చేశారు. అలాగే పదేళ్లలో సేకరించిన 210 కోట్ల రూపాయల వడ్డీ 14 కోట్లు వస్తున్న అందులో ఏడు కోట్లు కూడా అర్చకుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదన్నారు. అర్చకుల పిల్లల వివాహాలకు, గృహ నిర్మాణాలకు అర్చక వెల్ఫేర్ బోర్డు నుంచి ఖర్చు చేయాల్సి ఉండగా అలా చేయడం లేదన్నారు. అర్చకులకు 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ ప్రతి అర్చకుడికి కేటాయించాలని అన్నారు. అర్చకుల సమస్యలపై ముఖ్యమంత్రి మంత్రులు సమీక్ష చేసిన అధికారులు అర్చకులపై సవతి ప్రేమ చూపుతు



న్నారని అన్నారు. 577 జీవో కింద 5666 మంది అర్చకులకు గ్రాంట్ ద్వారా వేతనాలు అమలు చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించినట్లుగా గ్రామీణ ధూప దీప నైవేద్య అర్చకులకు 12 వేల రూపాయల వేతనం అమలు చేయాలని, గ్రామీణ అర్చకులకు స్కీం అనే పదాన్ని వెంటనే తొలగించాలని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తెలంగాణకు 1600 కోట్లు రావాల్సి ఉందని అది ఆంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నిధులు వచ్చేలా చూస్తే అర్చకుల సమస్యల పరిష్కారానికి దోహదపడు తుందన్నారు. ప్రభుత్వం వెంటనే అర్చకుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆస్థాన సిద్ధాంతి అవసరాల ప్రసాద్ శర్మ, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ, సాగర్ శర్మ, సతీష్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు

- విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలి.
- ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి
- పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దు.
- పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
నేటి నుండి నుండి మార్చి 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబందించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500



మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,పరీక్షా సమయంకంటే ముందస్తుగా ఇంటి నుండి బయలు దేరాలని, కంగారుగా వెళ్ళవద్దని, రోడ్డు పై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తరలించే వాహనాలు మంచి కండీషన్ లో ఉంచుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి సహకరించగలరని పేర్కొన్నారు. విద్యా ర్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరా లు తమ వెంట తెచ్చుకోవద్దని తెలి పారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీ క్షలు బాగా రాయా లని అవకత వకలకు పాల్ప డవద్దని కోరారు.ప్రతిఒక్కరూ పరిక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలిపారు.

# పల్ల పర్వత్ రెడ్డి 28వ వర్ధంతి




**పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ నాయకులు**

**దేవరకొండ నీలగిరి వార్త**
సిపిఐ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు పల్ల పర్వత్ రెడ్డి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నరసింహారెడ్డి అన్నారు .దేవరకొండ తాలుకా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా దేవరకొండ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై 1951లో కమ్యూనిస్టు పార్టీలో చేరి చివరి వరకు కొనసాగిన మహనీయులు కామ్రేడ్ పల్లా పర్వతరెడ్డి. భూస్వాములు, దొరలు గ్రామాలలో పెట్టి చేయించుకుంటూ భూమిలేని పేదలు, కూలీనాలీలను నానా కష్టాలు గురి చేయడాన్ని కౌలు శిస్తుల వసూలు పేరుతో అధిక గల్లా వసూలు చేయడం, భూస్వాముల కింద ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని దున్నేవానికే భూమి కావాలని కమ్యూనిస్టూ పార్టీ రైతు సంఘాల పిలుపుతో దేవరకొండ ప్రాంతంలో రైతు కూలీల సంఘాలను ఏర్పాటు చేస్తూ దేవరకొండ ప్రాంతంలో ఉద్యమాన్ని వారి సహచరులైన ఉజ్జిని నారాయణ రావు, బొడ్డుపల్లి రామశర్మ, పగిడిమర్రి మల్లప్ప తదితరులతో కలిసి ఉద్యమాన్ని విస్తరింపజేశారని, 1962లో పెదవుర నియోజకవర్గం నుంచి పల్లా పర్వతరెడ్డి దేవరకొండ నియోజకవర్గం నుండి ఎలిమినేటి పెద్దయ్య సిపిఐ నుండి శాసనసభకు ఎన్నికై దేవరకొండ ప్రాంత అభివృద్ధికి కృ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేపా సుదర్శన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు తంబుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి,వలమల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,ఎండి మైనోద్దీన్, నాగవరం వెంకటేశ్వర్ రావు,కిన్నెర యాదయ్య,జక్కా మాధవ రెడ్డి,పగిళ్ళ బుచ్చయ్య, ఏషామోని మల్లేష్,జూలూరి జ్యోతిబసు, అలామోని మల్లయ్య,కిన్నెర భారీములు,ఎండి జాకీర్,రాజమల్లయ్య,పల్లె భారీములు, పెరుమాండ్ల లాలయ్య,పుప్పాల గిరి, అమనగంటి నర్సిరెడ్డి,ఎస్ పాండు, వి బక్కయ్య తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే పల్ల పర్వత్ రెడ్డి 28వ వర్ధంతి

**పడమటి పల్లి సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు**

**పర్వత్ రెడ్డి స్మారక స్తూపం వద్ద నివాళులర్పించిన సిపిఐ గ్రామ నాయకులు ప్రజలు**



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్ల పర్వత్ రెడ్డి 28వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పడమటిపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు అనంతరం ఆయన స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల నాయకులు పల్ల రంగారెడ్డి మాట్లాడుతూ ఆయన మరణించి 28 సంవత్సరాలు అవుతున్న నేటికీ ఆయన యొక్క సేవలను ప్రజలు మరువలేక పోతున్నారని అన్నారు. సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన మహనీయుడని తెలిపారు. పేద బడుగు హరిజన గిరిజన ముస్లిం మైనారిటీ బల హీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ నాయకుడు వలమల్ల ఆంజనేయులు, పడమటిపల్లి మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య,జక్కా మాధవరెడ్డి, గ్రామ సిపిఐ కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# నర్సరీల నిర్వహణపై సమీక్ష సమావేశం

**సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఈవో మండలప్రత్యేక అధికారి శిరీష**

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 04**




మునగాల: మండలంలోని కృష్ణా నగర్,గణపవరం,మునగాల, నర్సరీ నిర్వహణను మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష పరిశీలించారు. అన్ని గ్రామాలలో 100% నర్సరీ పనులను పూర్తి చేయాలని చెట్లు పెంచే బ్యాగులలో మట్టిని నింపి విత్తనాలు పెట్టి ఎండల వల్ల నర్సరీలో ఉన్న మొక్కలకు ఎలాంటి ఇబ్బంది పడకుండా నెట్ షెడ్యూలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలపంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు చేశారు. బరాఖాత్ గూడెంగ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనిలో భాగంగా రోడ్డు నిర్మిస్తుండగా మస్టర్ ను పరిశీలించి పని జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని మండల ఆఫీసులో మండలవ్యాప్తంగాఉన్న కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గ్రామపంచాయతీలో వందమంది కూలీలతో పని చేయించాలని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గురించి సూచనలు చేయాలని ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లకు కార్యదర్శులకు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏ.ఈ అనిల్, ఏపీవో శైలజ, మరియు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వరిలో అగ్గి తెగులు నివారణ చర్యలు పాటించాలి

**కోదాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు**

**ఏ.డి.ఏ. యల్లయ్య**





**మునగాల: ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:మార్చి 04**

మునగాల: మునగాల గ్రామంలోని వరి పొలాలను కోదాడ డివిజన్ సహాయవ్యవసాయసంచాలకులు ఎల్లయ్య,మండలవ్యవసాయ అధికారి బుంగ రాజుతో కలిసి పొలాలనుపరిశీలించారు.వరి పొలంలో ప్రస్తుతం అగ్గి తెగులు,కంపునల్లి,సుడిదోమ గుర్తించడం జరిగిందని, దీనికి రైతులు తక్షణమే నివారణ చర్యలు పాటించాలని, లేనట్లయితే అధిక స్థాయిలో నష్టం వాటిల్లి దిగుబడి చాలా వరకు తగ్గే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, భవాని, రేష్మ, నాగు మరియు రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీనీ సన్మానించిన కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామశాఖ





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరి వార్త: మార్చి 04

మునగాల:సూర్యాపేటజిల్లాకేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లావిస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన,సిపిఎం తెలంగాణరాష్ట్ర నూతన కార్యదర్శి కార్యదర్శిగా ఎన్నికై తొలిసారిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి సోమవారం విచ్చేసిన కామ్రేడ్ జాన్ వెస్లీ ని మునగాల మండలం కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, అనంతరం ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లాకార్యదర్శివర్గసభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు,పార్టీజిల్లా కమిటీసభ్యులు వటేపు సైదులు, ఎం.ముత్యాలు,రైతుసంఘంజిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,మునగాల సిపిఎం పార్టీ మండలకమిటీసభ్యులు%ఽ% గ్రామశాఖకార్యదర్శి నందిగామ సైదులు,రేఖ లింగయ్య, వ్యవసాయకార్మికసంఘం నాయకులు ములకలపల్లి సైదులు, నిడిగొండ సంబయ్య,తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## ముదిగొండ అభివృద్ధికి భట్టి విక్రమార్క కృషి

**మండల ప్రజల కృతజ్ఞతలు**

**ముదిగొండలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం**





ముదిగొండ నీలగిరి వార్త మార్చి 4.

ముదిగొండ: ముదిగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లోనే ముదిగొండ అభివృద్ధికి రూ.290 కోట్లు కేటాయించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు.**

ఆర్ అండ్ బి, పీఆర్, దేవాలయాలు, చెక్ డ్యాం, ఎస్సీ సబ్ ప్లాన్, ఎన్ ఆర్ వి జియస్, విద్యుత్ లైన్, 50 పడకల ఆసుపత్రి కి నిధుల కేటాయింపును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధానంగా గుర్తించారు. ఆయన అభివృద్ధి పనులతో ముదిగొండ మండలానికి కొత్త ఊపిరి వచ్చినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు.

**భట్టి విక్రమార్కకు మండల ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు.**

ఈ సందర్భంగా ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను అభినందిస్తూ మండల ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "భట్టి విక్రమార్క గారు అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ముదిగొండ మండలాన్ని అభివృద్ధిలో కొత్త దశకు తీసుకెళ్తున్నారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్ రావు, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు అంజయ్య, కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి దేవేంద్రం, సోషల్ మీడియా కన్వీనర్ అజయ్, ఎస్ఎస్ఎల్, సేవాదళ్ అధ్యక్షులు రాంబాబు, వినోద్, ప్రచార కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అగ్ర, మైనార్టీ సెల్ అధ్యక్షుడు గుడి సాయిబ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ధర్మానాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు సహా అనేక మంది నాయకులు పాల్గొన్నారు.ముదిగొండ అభివృద్ధికి భట్టి విక్రమార్క గారి కృషి చిరస్మరణీయమని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## కెన్‌స్టార్ నుండి బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్ ఆవిష్కరణ

**స్మార్టర్ సమ్మర్స్ కోసం వినూత్న ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా రమ్య కృష్ణ.**

**భారతదేశంలో బ్రాండెడ్ ఎయిర్ కూలర్ల అగ్రగామి మరో రికార్డు స్థాయి వేసవికి సిద్ధంగా ఉంది.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత ఎయిర్ కూలర్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న కెన్‌స్టార్, తన విప్లవాత్మక కూలింగ్ ఉత్పాదన కెన్‌స్టార్ బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్‌ను ఆవిష్కరించింది. కొత్తగా ప్రారంభించబడిన ఎయిర్ కూలర్‌ల శ్రేణిలో మిళితం చేయబడిన ఈ అత్యాధునిక ఆవిష్కరణ, భారతీయ గృహాలకు అత్యుత్తమ సామర్థ్యం, ఎక్కువ జీవిత కాలం, మెరుగైన విశ్వసనీయతను అందిస్తుంది. ఈ ఆవిష్కరణలో భాగంగా, కెన్‌స్టార్ తమిళం, తెలుగు, కన్నడ సినిమాల్లో తన ఐకానిక్ పాత్రలకు పేరుగాం చిన ప్రముఖ నటి రమ్య కృష్ణన్ తో ఒక ప్రభావవంతమైన ప్రచారాన్ని ప్రారంభిస్తోంది. ఆమెతో పాటుగా టెక్కీ బాయ్ అనే యానిమేటెడ్ ప్రేరేపిత పాత్ర భవిష్యత్ విధానం, వ్యర్థాలను ద్వేషించడం, సామర్థ్యాన్ని సూచించ డం చేస్తుంది. ఈ ప్రచారం పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న సాంకేతికతతో తెలి వైన, చల్లని వేసవికాలాలకు బ్రాండ్ నిబద్ధతను చాటి చెబుతుంది. అదే సమయంలో దక్షిణ భారత ప్రేక్షకులతో బ్రాండ్ లోతైన సంబంధాన్ని కూడా బలోపేతం చేస్తుంది. %దీూణజ% (బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్) టెక్నాలజీని ప్రవేశపెట్టడంతో బీఎల్డీసీ మ్యాక్స్ 60% వరకు విద్యుత్ ఆదాను అందిస్తుంది. ఇది భారతీయ వినియోగదారులకు పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడు కున్న ఎంపికగా మారుతుంది. ఇవి సమర్థవంతమైన తేమ నియంత్రణను కూడా అందిస్తాయి, అన్ని సీజన్ల లో సరైన సౌకర్యాన్ని నిర్ధారిస్తాయి. అల్ట్రా-క్వైట్ ఆపరేషన్‌ను కలిగి ఉంటాయి. ఈ విశిష్టతలన్నీ వీటిని ఇళ్ళు, కార్యాలయాలకు అనువైనవిగా చేస్తాయి. అత్యుత్తమ 5 సంవత్సరాల మోటార్ వారంటీ, 3 సంవత్సరాల పంప్ వారంటీతో ఈ కూలర్లు తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో కూడా పొడిగించిన మన్నిక, సుస్థిరమైన పని తీరుకు హామీ ఇస్తాయి. ఈ సందర్భంగా కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ మాట్లాడుతూ, "నేటి వినియోగదారుల వేగంగా అభివృద్ధి చెందు తున్న ఆకాంక్షలను నెరవేర్చడమే కెన్‌స్టార్ లక్ష్యం" అని అన్నారు. "నేటి వినియోగదారులు అధిక పని తీరును మాత్రమే కాకుండా అధునాతన సౌందర్యం, సాంకేతికతను కూడా కోరుకుంటు న్నారు. కెన్‌స్టార్ బ్యాడ్జ్ ఉన్నతమైన నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్, దీర్ఘకాలిక మన్నికను సూచిస్తుంది. మా కొత్త బీఎల్డీసీ మ్యాక్స్ శక్తివంతమైన ఎయిర్ కూలర్లు పరిశ్రమకు, మా కస్టమర్లకు ఒక పెద్ద ముందడుగు" అని అన్నారు.

మా బ్రాండ్ ప్రచారకర్త రమ్య కృష్ణన్‌తో కలిసి, టెక్కీ బాయ్ ఈ శ్రేణి కూలర్‌లను వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది. ఇది మా బ్రాండ్ వినూత్న విధానాన్ని బలోపేతం చేస్తుంది. తన ముందు చూపుతో ఆలోచించే మనస్తత్వంతో, టెక్కీ బాయ్ అధునాతన శీతలీకరణ సాంకేతికతను అనుసంధానించ గలుగుతాడు. కెన్‌స్టార్ తాజా ఉత్పాదన విద్యుత్ బిల్లులను అదుపులో ఉంచుతూ వారిని ఎలా చల్లగా ఉంచుతుందో వినియోగదారులకు అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది" అని కెన్‌స్టార్ మార్కెటింగ్ హెడ్ నేహా ఖుల్లార్ అన్నారు. బీఎల్డీసీ మ్యాక్స్ ప్రధాన కేంద్రంగా, కెన్‌స్టార్ టాల్ బాయ్, టాల్‌డి, ఆర్క్ 3%ణ% మరియు మరిన్నింటితో సహా సమగ్ర శ్రేణి ఎయిర్ కూలర్‌లను అందిస్తుంది. ఇవి చల్లదనాన్ని పునర్నిర్వచించడానికి, శక్తి వినియోగాన్ని తగ్గించడానికి, సౌకర్యాన్ని పెంచడానికి సహాయపడుతాయి. ఈ వేసవిలో, కెన్‌స్టార్ మహా డెసర్ట్, డెసర్ట్, పర్సనల్, టవర్, విండో కూలర్‌లను కవర్ చేసే 50ం %ాఖఖ%ల కూలర్‌లను అందిస్తోంది, ప్రతి ఇల్లు మరియు వ్యాపార సంస్థకు సరైన కూలింగ్ ఉత్పాదన అందుబాటులో ఉండేలా చేస్తోంది. కెన్‌స్టార్ తన కొత్త శ్రేణి ఎయిర్ కండిషనర్‌లను ప్రారంభించడం ద్వారా గృహోపకరణాల మార్కెట్లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, వాటర్ హీటర్లు, రూమ్ హీటర్లు, జీవనశైలి ఉపకరణాలతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలో అధిక-పనితీరు, స్టైలిష్, మన్నికైన ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ఈ వ్యూహాత్మక చర్య నొక్కి చెబుతుంది.

## ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్

**మునగాలమండలకాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:కోదాడ నియోజకవర్గ మరియు మునగాల, నడిగూడెం, మండలాల వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రియమైన విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మ విశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాల్ టికెట్లతో వెళ్లాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య కోరారు, విద్యార్థిని విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు మరోఅడుగువేస్తున్న తరుణంలో లక్ష్యంపైనే గురిపెట్టాలని మీకు మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.విద్యార్థిని విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు....

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు నియోజకవర్గం స్థాయిలో తుడుందెబ్బ అత్యవసర సమావేశం

**ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకత్వం హాజరు.అల్లెం కోటి , తుడుందెబ్బరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు నియోజకవర్గం స్థాయిలో తుడుందెబ్బ అత్యవసర సమావేశం.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకత్వం హాజరు.అల్లెం కోటి , తుడుందెబ్బరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ .

ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ,..ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు ఎక్సైజ్ సీఐ కొంతమంది బడా బాబులకు సహకరిస్తూ ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తూ కోట్లాది రూపాయలు మద్యం మాఫియాదారులకు పోయే విధంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది రాజకీయ పలుకుబడితో , ఆర్థిక బలంతో సిండికేట్ గా ఏర్పడి ఆదివాసీ చట్టాలకు తూట్లుపొడుస్తున్నారని, ఏజన్సీ చట్టాల ప్రకారంగా ఆదివాసీల పేరు మీద ఉన్న వైన్ షాపులలో ఏ ఒక్క ఆదివాసీ కూడా కౌంటర్లు లలో ఉండరని అంత గిరిజనేతరులు ఉంటూ ఇటు ప్రభుత్వాన్ని ఆదివాసీలను మోసం చేస్తూన్నారని ఆరోపించారు. ఇట్లా అక్రమ మద్యం వ్యాపారంపై స్థానిక ఇల్లందు సీఐకి ఫోన్ ద్వారా పిర్యాదు చేసిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం సిండికేట్ వ్యాపారులు ఆదివాసీల ప్రాణాలతో పాటు %ాఎ, హ్, దీఎ%, మైనార్టీ వర్గాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. అలాగే బెల్ట్ షాప్ లు , సిండికేట్ వ్యాపారస్తులు ఏర్పాటు చేసి గుడి, బడి, ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో కిరణ దూకాణలలో సహా ప్రభుత్వ మద్యం పాలసీని ఉల్లంఘిస్తూ వీల్లకున్న పలుకుబడితో వివిధ డిపార్ట్మెంటులను మేనేజ్ చేస్తూ కోట్లాది రూపాయలు దండుకొంటూ టాక్స్ లు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని పేర్కొన్నారు. ఈ యొక్క అక్రమ దందాల వ్యవహారాన్ని ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐ, సీఐలు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ , పీవో ఐటీడీఏ భద్రాచలం, జిల్లా కలెక్టర్ , హైదరాబాద్ నందు రాష్ట్ర స్థాయి అధికారులకు పిర్యాదు చేస్తామని చెప్పారు. న్యాయం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడానికైన వెనుకడబోదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. దబ్బకట్ల సుమన్, ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్( %ూాఖీ%) రాష్ట్ర అధ్యక్షులు, తాటి మధు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్థి సభ్యుల ప్రొఫెషన్ టాక్స్ చెక్కులను జీఎస్టీ అధికారులకు అప్పగింత



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇందుమూలముగా గౌరవ సభ్యులకు తెలియజేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారము నిర్వహిస్తున్న అడ్తి సభ్యులు చాంబర్ కు అందజేసిన రూ.5000 డి. సి. టీ. ఓ వరంగల్ పేరున ఉన్న ప్రొఫెషన్ టాక్స్ చెక్కులను మంగళవారం ఉదయము చాంబర్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ %+.గా.ు% అధికారులు సాగర్ శ్రీనివాస్ జంపయ్య రమేష్ ను చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయమునకు ఆహ్వానించి వారిని శాలువాతో సత్కరించి సభ్యులు ఇచ్చిన 223 చెక్కుల ద్వారా రూ.11,15,000 వారికి అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఛాంబర్ గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ , కోశాధికారి అల్లే సంపత్ , అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎన్ రెడ్డి లింగారెడ్డి ఛాంబర్ సలహాదారు వెల్ది చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి



**సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి....**

భద్రాచలం నీలగిరి వార్త

గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు జరుగుతున్న కరపత్ర క్యాంపియన్ లో భాగంగా పంచాయతీ కార్మికులకు కరపత్రాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవరించి నూతన జీవోలు ఉన్నప్పటికీ 12 నుంచి 18 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కనీస వేతనాలు ను సవరిస్తూ జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్య కారణంగా కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా జీఓ ను సవరించి 26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పని చేస్తే కార్మిక కుటుంబాలలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పెన్షన్లు మంజూరు చేయాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ తర్వాత కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కార్మికులు శ్రీనివాస్, సాయి, చెన్నకేశవులు, అనసూయ, సుశీల, రజినీకాంత్, గురవమ్మ ,వెంకటమ్మ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లడి పౌలురాజు అధ్యక్షులు గా పట్టణ అధ్యక్షుడు దేగల శివ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగిందిలి ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల మహిళ అధ్యక్షురాలుగా తుమ్మల రాణి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు కార్యదర్శిగా కుందమల్ల సంధ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పౌల్ రాజు మాట్లాడుతూలి ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ పరిశీలించాలనిలి దీనివల్ల మాలలకు ఎక్కువ అన్యాయం జరుగుతుందని అన్నారు.ఆనాడు మాలలు తిని తినక వారి పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం జరిగింది దీనికిగాను మాలలు ఎక్కువ ఫలాలు అందుకుంటున్నారు అంట అవాస్తవం అని దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పుకొచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు పుష్పలత,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం కల్పన భద్రాచలం మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల రాణి గారు కార్యదర్శి సంధ్య ,దేగల వెంకటమ్మ తుమ్మల విజయ బట్టు లక్ష్మి అల్లడి జయ దేగల భారతి గంజి సరోజిని నిట్ట ఆదిలక్ష్మి బట్టు జోష్న జెట్టి సరోజిని దొబ్బల కళావతి మడకం పద్మ దుప్పల దుర్గాభవాని ఎర్ర పోతుల నరసమ్మ దాసరి సామ్రాజ్యం బట్టు కుమార్ అల్లడి వెంకటేశ్వర్లు తుమ్మల కృష్ణ కుందమల్ల రమేష్ పుట్టి శ్రీనివాసరావు పిల్లి రవివర్మ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ నీలగిరి వార్త.

మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడల పోటీలను హనుమకొండ కలెక్టరేట్ లోని లాండ్లో మరియు టీజీవో భవన్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంబించారు. నిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని, స్ట్రెస్ రిలీఫ్ కావడానికి పాటల పోటీలు నిర్వహించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో %ు+ూ% రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి , కార్యదర్శి ఫణి కుమార్, సహా అధ్యక్షుడు అనురాధ , నీరజ , హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, మాధవి, శ్రీలక్ష్మి, శ్రీ ప్రియ, చేతన, హేమలత, కిరణ్మయి, హేమలత, తన్మయి, అరుణ, పవిత్ర, జయంతి లు హాజరయ్యారు.

# ముస్తాక్ హుస్సేన్ సేవలు మరువలేని

## డాక్టర్ అవినాష్ అభినందనలు



వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన ముస్తక్ హుస్సేన్ బెజ్జూర్ సామాజిక ఆసుపత్రిలో కాంటిజెంట్ వర్కర్గా గత 35 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవినాష్ తెలిపినారు. ఎందుకుగాను ఆయనను సిబ్బందితో కలిసి శాలువతో ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించి అన్ని తానై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం ఆస్పత్రి పర్యవేక్షణ అటెండర్, స్వీపర్, వాచ్మెన్ ఎవ్వరూ లేని సమయంలో అన్ని తానై ఆసుపత్రిని మరియు సిబ్బందికి గ్రామ ప్రజలకు గత 35 సంవత్సరాల నుండి అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఆయన చేస్తున్న సేవలు జీవితం ఇతర ఉద్యోగులకు ఆదర్శమని కొనియాడినారు. ఆసుపత్రిలో ఉన్నత ఉద్యోగంలో ఎదగాలని, ఆయన ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం సిబ్బందితో కలిసి 35 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్నందుకు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఆయేషా, పీ.హెచ్.ఎన్. కమల, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, స్టాఫ్ నర్స్ మండల, ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# వానపాముల ఎరువు (వెర్మి కంపోస్ట్) తయారీ పై నైపుణ్య శిక్షణ




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వానపాముల ఎరువు తయారీ పై గ్రామీణ యువ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ రాజన్న మాట్లాడుతూ ఈ ఎరువు ద్వారా పంటల దిగుబడి, నాణ్యత పెంపొందించవచ్చని చెప్పారు. సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ వానపాముల ఎరువు తయారి విధానాన్ని గ్రామీణ యువ రైతులకు తెలియజేసి వివిధ పంటలలో వాటి వాడకాన్ని చెప్పారు. అనంతరం కెవికె లోని వెర్మి కంపోస్ట్ యూనిట్ ను సందర్శించి వానపాముల రకాలు, బెడ్డు తయారీ పై అవగాహన కల్పించారు. వానపాముల ఎరువుతో పాటు వెర్మీ వాష్ తయారీని వివరించి ఈ వెర్మీ వాష్ ను పంట వివిధ దశలలో ఉపయోగించి పంటలలో పూత, కాతను పెంచవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మామునూర్, చెన్నారం, సింగారం, ఒంటి మామిడిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

## కాంగ్రెస్ పార్టీ సేవధాల్ %ూా% బ్లాక్ అధ్యక్షులు అశోక్

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో రామాలయం , కూరగాయల మార్కెట్ సెంటర్, బస్టాండ్ సెంటర్, ఎం ఆర్ ఓ ఆఫీస్,పోలీస్ స్టేషన్ , ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా, తోపాటు పలు ప్రధాన సెంటర్ లలో తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ సేవధాల్ %ూా% బ్లాక్ అధ్యక్షులు అశోక్ కుమార్ పంచాయతీ అధికారులను కోరారు.

వేసవికాలం ప్రారంభం కావడంతో రాష్ట్రంలోనే భద్రాచలం లో విపరీతమైన ఎండలు ఉండే విషయం అందరికీ తెలిసినదే. ఇప్పటికే ఎండ తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది సుదూర ప్రాంతాల నుండి రాములవారి దర్శనం కోసంవచ్చే వారి కోసం ఉచితంగా నీటి సౌకర్యం అందించాల్సిన బాధ్యత అవసరం గ్రామ పంచాయతీఅధికారులకు ఉందని ఆయన అన్నారు.ప్రతి ఏడాది నామమాత్రంగా చలివేంద్రాలు పెట్టి ఆ తర్వాత వాటి మెయిన్టెనెన్స్ సరిగా నడపకపోవడం, తూతూ మంత్రంగా కొనసాగించడం మనందరికీ తెలిసిన విషయమే మనమందరం గమనించిన విషయమే కనుక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎండ తీవ్రత తగ్గేవరకు ఎండాకాలం అయిపోయే వరకు ప్రజలకు ఉచిత మంచినీరు అందుబాటులో ఉండేలా అధికారులను కోరారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండటం నిషేధం.

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో రేపటి నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సదా సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో163 బి. ఎన్. ఎస్. ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు అనుసరించి రేపటి గుంపులు ఉండడం,ర్యాలీలు, సభలు, ధర్నాలు,సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయి. అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదు

## బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే.

## రెవెన్యూ వసూళ్ల పురోగతి పై సమీక్షా సమావేశం.

## లక్ష్యాన్ని సాధించని రెవెన్యూ సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకం గా లేదని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్ల పురోగతి పై రెవెన్యూ అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆర్ఐల వారిగా ఇప్పటివరకు వసూళ్లు చేసిన సంబంధిత సమాచారాన్ని అడిగి తెలుసుకొని వసూళ్ల తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఆర్థిక సం. ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరికాదని, నిర్లక్ష్యాన్ని విడి అంకితభావంతో పన్నులు సేకరించి లక్ష్యాలను సాధించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ ఆర్థిక సం ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరి కాదన్నా కమిషనర్ ఇప్పటివరకు తక్కువ శాతం పన్ను వసూలు జరిపిన బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్లు ఆర్ ఐ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించిన కమిషనర్ పన్ను వసూళ్ల శాతంలో పురోగతి లేకుంటే కఠిన చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి రాజేశ్వర్ ఆర్ ఓ లు యూసూఫొద్దిన్ షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యసారద తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంప్ నుజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ఇతర బాద్యులకు, మహిళా అధికారులకు పేరుపేరునా శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆదివారం సెలవు ఉంటుంది, కానీ మహిళలకు సెలవు అనేది ఉ ఒడదని తెలిపారు.నిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం శాఖ పరమైన అభివృద్ధి లో భాగంగా ఒక మహిళ నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు.స్ట్రెస్ అనేది మహిళల కే కాదు పురుషుల్లో కూడా ఉంటుందని, పురుషులకు కూడా హెల్త్ క్యాంప్ అవసరమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.

మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని మనకోసం మనం ఆలోచించినప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతామని ఈ సందర్భంగా మహిళలకు సూచించారు. అనంతరము అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఉద్యోగి పరిస్థితుల ప్రభావం వలన ఎన్నో టెన్షన్స్ కి గురవుతారని తెలిపారు. వాటిని అధిగమించాలంటే మోటివేషనల్ క్లాస్ తప్పనిసరి అని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతల వలన తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని, ప్రతి మహిళ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, ప్రతి 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీజీవో అసోసియేషన్ మహిళా అధికారుల సంక్షేమానికి ప్రత్యేకంగా మహిళ విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ సందర్భంగా మెడికోవర్ హాస్పిటల్స్ వరంగల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వారి యొక్క హెల్త్ చెక్ చేసుకోవడమైనది. ఈ క్యాంపులో డాక్టర్ మౌనిక రాజ్ గైనకాలజిస్ట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ గారు ఉద్యోగులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించారు. ఈ హెల్త్ క్యాంపులో బీపీ, షుగర్, ఈ సి జి, పాప్ స్మియర్ టెస్టులు నిర్వహించారు. హెల్త్ క్యాంపుకు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి , ఆర్డీవో నర్సంపేట ఉమారాణి , డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ కౌసల్య , డిపిఓ కల్పన, ఇతర జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి , కార్యదర్శి ఫణి కుమార్, సహ అధ్యక్షుడు అనురాధ , నీరజ , హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, ట్రెస్సా జిల్లా అధ్యక్షులు తాసిల్దార్ రాజకుమార్, నాన్ గెజిటెడ్ సంఘం అధ్యక్షులు రామ్ కిషన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం చంద్రుగొండ మండలంలోని మూడు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహము, గిరిజన బాలికల వసతి గృహము, ఎస్సీ బాలుర వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. కస్తూర్బా గాంధీ మరియు గిరిజన బాలికల వసతి గృహంలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ను ఆదేశించారు. విద్యా ర్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో నిత్యవసర సరుకులు లేకపోవడం, పనిచేయని ఫ్యాన్, లైట్స్, ఆహారపు మెనును, సమయపాలన పాటించని హాస్టల్ వార్డెన్ పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

# నేర నిందితులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలం కీలకం



## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్కు నూతనంగా వచ్చిన పోలీస్ జాగిలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పరిశీలించారు. గత 28వ తేదిన మొయినాబాద్లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకోని వచ్చిన ఐదు పోలీస్ జాగిలాలు వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్లో చేరి విధులు నిర్వహించేందుకు సిద్దమయి నాయి. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గొల్డెన్ రీట్రీవర్ జాతులకు చెందిన జాగిలాలు, వీటికి రానా, జానీ, డయానా, మాక్స్, కైరో గా నామకరణం చేయడం జరిగింది. నూతనంగా వచ్చిన ఈ జాగిలాలను సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్కు హ్యాండ్లర్లు వివరించారు. గతంలోని జాగిలాలు ఎన్నో ప్రేలుడు పదార్థాలను పసిగట్టడంలో విజయం సాధించాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గుర్తు చేసారు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పాటు చేయాల్సిందిగా సిపి సంబంధిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపి సురేష్కుమార్, ఆర్.ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ హెడ్కానిస్టేబుల్ ప్రభాకర్తో పాటు హ్యాండ్లర్లు రాజేష్,కుమార్,వెంకన్న,సురేష్,దిలిప్లు పాల్గోన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జమదాగ్ని శ్రీ కంఠమేశ్వర స్వామి - సూరమాంబ దేవి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవలలో భాగంగా నేడు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు, గ్రామ నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లీ దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే జ్ఞాన సముపార్జన

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

విద్య తో జ్ఞాన సముపార్జన చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం సింగరేణి ఉమెన్స్ జూనియర్ హాస్టల్ రామవరంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంటర్ పరీక్షలు జరగబోతున్న తరుణంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, కృష్ణవేణి పాల్గొన్నారు.

# సిఆర్ఓ ఆఫీస్ పైన పబ్లిక్ డార్మెటరీ నందు బాత్ రూమ్‌లో ఒక గుర్తుతెలియని శవం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాచలం పట్టణం సీతారామచంద్ర స్వామి దేవస్థానం కు సంబంధించిన తానీషా కళ్యాణం మండపం సిఆర్ఓ ఆఫీస్ పైన పబ్లిక్ డార్మెటరీ నందు బాత్ రూమ్ లో ఒక గుర్తుతెలియని శవం కలదు. డెడ్ బాడీని భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ నందు మార్చినందుకు మార్చురీ రూమ్ నందు ఉంచబడింది. కావున అట్టి మృతుని వివరాలు తెలిసిన వారు ఈ క్రింది నెంబర్కు తెలియజేయగలరని ప్రార్థన.

# లైన్ మెన్ దినోత్సవ వేడుకలు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

పట్టణంలోని విద్యుత్ సంస్థలో క్షేత్రస్థాయిలో ఎండనక, వాననక , రేయింబగళ్లు శ్రమిస్తున్న లైన్ మెన్ లకు ... వారిపై అధికారుల ఈరోజు లైన్మెన్ దినోత్సవ సందర్భంగా వారికి మెమంటో ఇచ్చి దుస్సాలు వతో సత్కరించారు. లైన్ మన్ దివస్ భద్రాచలం టౌన్ సెక్షన్లో పనిచేసే విద్యుత్ కార్మికులందరికీ గౌరవ %జవీణ% ఆదేశాలమేరకు భద్రాచలం గౌరవ %ణజు% జీవన్ కుమార్,%ఖుపవ% వేణు,%ూవ% రాజారావు గణ సన్మానం చేయడం జరిగింది, పాల్గొన్న వారు, రాఘవేంద్రరావు,జగ్గయ్య, రాజేశ్వరావు, త్రినాథ్ రెడ్డీ,ప్రసాద్, శ్రీనివాస్ తటితరులు పాల్గోన్నారు.